నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం 09 ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# పోలింగ్ విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

**.. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్**





**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్ధవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు  నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొరపాటు జరిగిన తర్వాత సరిదిద్దుకోవడం కంటే ముందుగానే పూర్తిగా అర్థం చేసుకొని పొరపాట్లను జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధుల్లో అతి ప్రధానమైన బాధ్యతగా కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని, వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లు సరైన అవగాహన కలిగి ఉంటే కిందిస్థాయి ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారని, లేకుంటే పూర్తిస్థాయిలో పోలింగ్ విధుల పట్ల అవగాహన కల్పించలేరన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మాస్టర్ ట్రైనర్లు పూర్తిగా పోలింగ్ విధులను అర్థం చేసుకుని కిందిస్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. అందరూ కూడా భారత ఎన్నికల సంఘం అందించిన హ్యాండ్ బుక్ ను తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని

మిగతా 2లో

# ఎంపీ ఆదాల సూచనలుతో నుడా పార్కు పరిశీలన

**పనులను పర్యవేక్షించిన కొండ్రెడ్డి, ముక్కాల**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని మాగుంట లే-అవుట్ లోని అన్నమయ్య సర్కిల్ సమీపంలో ఉన్న నుడా పార్కును నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్ఛార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచనల మేరకు గురువారం నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ లు సందర్శించారు. ఈ నెలలోనే ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్వహస్తాలతో ప్రారంభించనున్న ఈ నుడా పార్కులో అన్ని విధాలుగా

మిగతా 2లో

# జన నాయకుడు జగన్- మేకపాటి



**వింజమూరు మేజర్ న్యూస్ :** తన తండ్రి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే నాయకుడిగా జన హృదయ సమావేశాలు నేతగా జగన్మోహన్ రెడ్డి నిలిచాడని ఉదయగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు గురువారం యాత్ర టు సినిమా రిలీజ్ సందర్భంగా వింజమూరులోని సూర్య థియేటర్లో నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి సినిమాని వీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవితాలు జ్ఞాపకార్థం గుర్తుచేస్తూ దర్శకుడు యాత్ర 2 సినిమాను అద్భుతంగా తీశాడన్నారు వైయస్ మరణాంతరం వైయస్ కుటుంబం ఎదుర్కొన్న కష్టాలను ప్రేక్షకుల కళ్ళకు కట్టినట్టుగా చూపించడం అద్భుతం అన్నారు యాత్ర టు వింజమూరులో వారం రోజులపాటు ఉచితంగా ప్రదర్శింపబడుతుందన్నారు కావున వైయస్సార్ అభిమానులు జగనన్న అభిమానులు ప్రతి ఒక్కరూ యాత్ర టు సినిమాను వీక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో నియోజవర్గం వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటైనర్ టెర్మినల్ తరలింపు పై తీవ్ర ఉద్యమం

**- మీడియా సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.**



**ముత్తుకూరు ఫిబ్రవరి 8 (మేజర్ న్యూస్) :** అదాని కృష్ణపట్నం పోర్టు నందు ఉన్నటువంటి కంటైనర్ టెర్మినల్ విభాగాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఈ విషయంలో అఖిలపక్ష పార్టీలు తీవ్ర ఉద్యమాన్ని చేస్తాయని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం అఖిలపక్ష పార్టీలైన టిడిపి ,జనసేన,

మిగతా 2లో

# కేంద్ర ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించండి

## ... డిప్యూటీ కమిషనర్ చెన్నుడు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**"వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా ముందుగా వికసిత భారత్ సంకల్ప యాత్రా ప్రతిజ్ఞ ను చదివి, అందరి చేత ప్రతిజ్ఞ చెయించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత వున్న ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేయాలని, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు నగరపాలక సచివాలయం సిబ్బందికి సూచించారు.తేది.08-02-2024 న గురువారం ఉదయం స్థానిక పాత మునిసిపల్ కార్యాలయం సమీపంలో, మధ్యాహ్నం అర్చన హోలు సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను నిర్వహించారు.

క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, మెడికల్ క్యాంపులు,అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు , తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత




కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిథులు, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, నగర పాలక, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

భావించి పోలింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు. అనంతరం ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, నుడావిసి బాపిరెడ్డి పోలింగ్ విధులు, ఈవీఎంల పనితీరు, వినియోగం, వివి ప్యాట్లు, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల పరిశీలన, బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా ఓటరు నొక్కే బ్లూ బటన్లు ముందస్తు పరిశీలన మొదలైన పోలింగ్ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ప్రక్రియ ముగిసిన అనంతరం ఈవీఎంలు అప్పగించాల్సిన రిసెప్షన్ సెంటర్ వరకు చేపట్టాల్సిన ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం చేసుకొని ఎటువంటి పొరపాట్లు జరగకుండా సజావుగా పోలింగ్ నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో లవన్న, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వికాస్, విద్యాధరి, మధులత, మలోల, శీనా నాయక్, ప్రేమ్ కుమార్, నోడల్ అధికారులు కన్నమ నాయుడు, సాంబశివారెడ్డి, చందర్, సుస్మిత, సదారావు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకురౌడీకి అదానీ భయపడటమా

### కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ లో కార్యకలాపాలు నిలిపేశారు

### 15 రోజుల్లో టెర్మినల్ ను పునరుద్ధరించకపోతే ఉద్యమం ఉధృతం

### పోర్టు సీఈఓ జీజే రావుకు స్పష్టం చేసిన అఖిలపక్షం నేతలు

### మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** సర్వేపల్లి ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరిస్తున్న ఆకురౌడీ పోర్టు రోడ్డులో టోలుగేటు తెరిచి దండకాలు మొదలుపెట్టాడు అది సాకుగా చూపి కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించడం సరికాదు టెర్మినల్ తరలింపుపై పోర్టు సీఈఓ జీజే రావును ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా నీళ్లు నములుతున్నారు వెజల్స్ కు సంబంధించి ఫిబ్రవరి నెల షెడ్యూల్ ఇవ్వమంటే వారి నుంచి సమాధానం లేదు కృష్ణపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం 16 వేల ఎకరాలతో సెజ్ లు ఏర్పాటు చేశారు అవన్నీ ఈ రోజు మూలనపెట్టి, భూములిచ్చిన రైతుల త్యాగాలకు ఫలితం లేకుండా చేసేశారు అందరూ బాగుపడుతారని భూములిస్తే దుమ్ము, ధూళితో కూడిన బల్క్ కార్గోతో ముంచేయడంతో పాటు 10 వేల మంది ఉపాధి తీసేశారు2014-19 మధ్యకాలంలో అధికార పార్టీ నేతలుగా ఏ రోజూ పోర్టులోకి అడుగుపెట్టలేదు 2019-24 మధ్యకాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడిగానూ పోర్టులోకి రాలేదు ఈ రోజు కృష్ణపట్నం పోర్టు పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమంలో భాగంగా ఇక్కడికి వచ్చాంప్రపంచంలోనే 12వ ధనవంతుడైన అదానీ సర్వేపల్లి ఆకురౌడీకి భయపడి కంటైనర్ టెర్మినల్ ను మరోచోటుకు తరలించేయడం అన్యాయంకంటైనర్ యార్డు మాత్రం ఐరన్ ఓర్ ను డంప్ చేస్తున్నారు. తమిళనాడు ప్రజలు తిరస్కరించిన డర్టీ కార్గోకు పోర్టును పరిమితం చేయడం దుర్మార్గం ఈ అన్యాయాన్ని సహించబోము. కంటైనర్ టెర్మినల్ కోసం తాడోపేడో తేల్చుకుంటాంఎంతో చరిత్ర కలిగిన కృష్ణపట్నం పోర్టు తరలింపును ఆపే దమ్ము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేకుండాపోయిందిఅమర్ రాజానూ తరిమేశారు. పోర్టునూ పంపించేశారు. కియాను పంపించేస్తారు. సీఎం, మంత్రులు మాత్రం ఇక్కడ దోచుకుంటూ సంతోషంగా ఉంటారు రాజకీయ వైరుధ్యాలను పక్కన పెట్టి కృష్ణపట్నం పోర్టును కాపాడుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతాంకోస్తా, రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటకకు సంబంధించిన కంటైనర్ల ట్రాన్స్ పోర్టు కృష్ణపట్నం పోర్టు ద్వారా జరిగేదికృష్ణపట్నం పోర్టు ప్రైవేటుది కాదు. ప్రభుత్వ రంగంలోని ఈ పోర్టును లీజకు మాత్రమే ఇచ్చివున్నారుదేశంలో 9 పోర్టులు కలిగివున్న అదానీ సంస్థ కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడులోని తమ సొంత పోర్టులకు మార్చేయడం దుర్మార్గంకంటైనర్ టెర్మినల్ తరలింపుతో దీర్ఘకాలిక నష్టాలను ఎదుర్కోబోతున్నాం పైకి టెర్మినల్ ను తరలించబోమని చెబుతున్నప్పటికీ కార్యకలపాలు మొత్తం ఇప్పటికే నిలిపేశారు.

కృష్టపట్నం పోర్టును నిర్వీర్యం చేసే కుట్రపై ఐక్య పోరాటం కొనసాగిస్తాం.




1996లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో నాట్కో కంపెనీ పోర్టు నిర్మాణానికి శ్రీకారంచుట్టింది.2004లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సోనియాగాంధీ ఆశీస్సులతో రాజశేఖర్ రెడ్డి హయాంలో పోర్టును అద్భుతంగా తీర్చిదిద్దారు .లక్షల కోట్ల టర్నోవర్ తో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పోర్టును ఇప్పుడు నిర్వీర్యం చేయడం దుర్మార్గపు చర్య .నవయుగ కంపెనీ ఎంతో కష్టపడి ఓ రూపుకు తెచ్చిన పోర్టును అదానీ కంపెనీ బలవంతంగా లాగేసుకుంది

ఇప్పుడు పదివేల మందికి ఉపాధి ఇస్తున్న కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడుకు తరలించేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే సీఈఓ జీజే రావు సమాధానం చెప్పలేక దాటవేత వైఖరితో ఉన్నారు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడంతో పాటు ఈ ప్రాంతాన్ని కాలుష్యబరితం చేస్తున్నఅదానీ లాంటి సంస్థలకు ఐక్యంగా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాంకృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్ తరలింపు అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

ఈ రోజు మేము ఏ అంశం లేవనెత్తినా పోర్టు సీఈఓ జీజేరావు దాటవేత ధోరణిలో ఉన్నారు పోర్టు అభివద్ధికి తాము కట్టుబడివున్నా కంటైనర్ వెజల్స్ ఇక్కడికి రావడం లేదని ఆయన చెప్పుకొస్తున్నారు 10 నుంచి 15 రోజుల్లో కంటైనర్ టెర్మినల్ కు పూర్వవైభవం వచ్చేలా కార్యకలాపాలు చేపట్టకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తాంకంటైనర్ పోర్టు తరలింపు అంశంపై తెలుగువారందరూ సిగ్గుపడే విధంగా జీజేరావు డిప్లమాటిక్ గా సమాధానం చెబుతున్నారు కంటైనర్ టెర్మినల్ ను కొనసాగించే విషయంలో ఆయన మాటలు నమ్మశక్యంగా లేవు. ధుమ్ము, ధూళి వెదజల్లే డర్టీ కార్గోను కృష్ణపట్నం పోర్టుకు పరిమితం చేసి వేలాది మందికి ఉపాధి ఇచ్చే కంటైనర్ టెర్మినల్ ను తరలించేయడం దుర్మార్గంకృష్ణపట్నం పోర్టు పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటంలో ముందుకు సాగుతాం.కంటైనర్ టెర్మినల్ ను తన్నితరిమేసి. పది వేల మంది పొట్టగొడుతున్నారు .కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్ తరలించబోమని రాతపూర్వకంగా తెలపాలని పట్టుబట్టాంపోర్టు నిర్వాహకులు మొండి వైఖరి వీడకపోతే ఉపాధి కోల్పోయిన వారితో కలిసి ఆమరణదీక్షకు కూర్చునేందుకు సిద్ధంగా ఉన్నాం.కార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర,మండల అధ్యక్షులు పల్లంరెడ్డి రాంమోహన్ రెడ్డి, జన్ని రమణయ్య, శ్రీధర్ రెడ్డి, నాయకులు కొదండయ్య, ఏడుకొండలు, ముని రెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎంపీ ఆదాల సూచనలుతో నుడా పార్కు పరిశీలన



అధునాతన వసతులు ఏర్పాటు దిశగా శరవేగంగా పనులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ లు పార్కును సందర్శించి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసునాయుడు, నెల్లూరు నగర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కొండేటి శివారెడ్డి, పచ్చ రవి, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, సిహెచ్ సూరిబాబు, తదితరులు ఉన్నారు.

# కంటైనర్ టెర్మినల్ తరలింపు పై తీవ్ర ఉద్యమం

కాంగ్రెస్ ,సిపిఎం, సిపిఐ, బిజెపి పార్టీలు కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజే రావును కలవడం జరిగింది. ఆయా పార్టీల నాయకులు దేవకుమార్ రెడ్డి, బొబ్బేపల్లి సురేష్ నాయుడు, వంశీధర్ రెడ్డి, అజయ్ కుమార్, అబ్దుల్ అజీజ్, శంకర్ మరి కొంతమంది నాయకులు సీఈఓ తో భేటీ కావడం జరిగింది. ఈ సందర్భంగా సీఈఓ తో మాజీ మంత్రి సోమిరెడ్డి చర్చించారు. కృష్ణపట్నం పోర్టులో మాఫియా రాజ్యమేలుతుందని ప్రశ్నించారు. కంటైనర్ టెర్మినల్ మూసివేతను సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. కృష్ణపట్నం పోర్టు సీఈవో చెప్పిన సమాధానం పట్ల అఖిలపక్ష పార్టీలు అసంతృప్తి వ్యక్తంచేయడం జరిగింది. అనంతరం గోపాలపురం సెంటర్ వద్ద మాజీ మంత్రి సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కంటైనర్ టెర్మినల్ తరలింపులో ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మంది ఉపాధి కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని సీఈవో చెప్పినట్లు మాజీ మంత్రి పేర్కొన్నారు. తదుపరి కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు వై కోదండ రామయ్య, షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, సంపత్ రెడ్డి, గడ్డం అంకయ్య, గోగుల శ్రీనివాసులు, అక్కయ్య గారి ఏడుకొండలు,నక్కా రాధయ్య , తిన్నెలపూడి సిద్దు తదితరులు పాల్గొన్నారు

# వైసిపి రూరల్ మండలం నాయకులు చింతం రెడ్డి బాబు రెడ్డి టిడిపిలో చేరిక.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామం లో గత పది సంవత్సరాల నుండి వైసీపీ పార్టీలో కీలక వ్యక్తిగా ఉన్న చింతమరెడ్డి బాబుల్ రెడ్డి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ ఉండేవారు వారు కావ్య కృష్ణారెడ్డి నాయకత్వంలో గురువారం వారి అనుచరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కావ్య కృష్ణారెడ్డి టిడిపి ఇన్చార్జి పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్టమొదటిసారిగా గౌరవం వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారిని పార్టీ కండువా వేసి సాధారగా పార్టీలోకి ఆహ్వానించారు. కావ్య కృష్ణారెడ్డి నాయకత్వంలో వైసిపి నుంచి భారీగా టిడిపిలోకి వరసగా క్యూ కట్టనున్నారు. కావలి నియోజకవర్గం లో వైసీపీ ఖాళీ అవుతుందని ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నారు.

## గూడూరు తహసీల్దార్ గా కరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ.



గూడూరు రూరల్ .మేజర్ న్యూస్. గూడూరు తహసీల్దారుగా కరుణ్ కుమార్ బాధితులు స్వీకరించారు.గూడూరు మండలంలోని విఆర్వోలు, మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది గూడూరు ఎమ్మార్వో కిపుష్పగుచ్చంఅందజేసి ఘనంగా స్వాగతం పలికారు.కరుణ్ కుమార్ మాట్లాడుతూ, పల్నాడు జిల్లా దాచేపల్లి మండల రెవెన్యూ అధికారిగా పనిచేస్తూ ఎన్నికల నిర్వహణ బదిలీలలో భాగంగా గూడూరు ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది అన్నారు. ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు, గూడూరు మండల పరిధిలో, పోలింగ్ కేంద్రాలు, వాటి నిర్వహణ అక్కడ ఓటర్లకు కావలసిన వసతులనుఏర్పాటు చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలలో గాలి వెలుతురు వచ్చే విధంగా చూస్తామని తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలకు దగ్గరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఓటర్లకు భద్రత కల్పిస్తామని తెలియజేశారు. ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని గూడూరు మండలంలోని ఓటర్లకు తెలియజేశారు. బూత్ లెవెల్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఓటర్ లిస్ట్ లో ఎటువంటి తప్పులు లేకుండా, మరణించిన వారి పేర్లను తొలగించి, డబుల్ ఎంట్రీలు లేకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. అంతేకాకుండా గూడూరు మండలంలో రెవిన్యూ సమస్యలు ఏమైనా ఉంటే వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. ఓటు హక్కు అనేదిమనిషికి ఆయుధం లాంటిదని, కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని గూడూరు తహసిల్దార్ కరుణ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు శివకుమార్, రాధాకృష్ణయ్య, వెంకటేశ్వర్లు రాజు, హనుమంతయ్య, పుల్లయ్య, చెంచయ్య, రాజేష్,రమణయ్య, వెంకటరమణయ్య, కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.ద

## బీజేవైఎం పట్టణ అధ్యక్షుడుగా శివశంకర్



గూడూరు రూరల్ .మేజర్ న్యూస్. భారతీయ జనతా పార్టీ యువమోర్చా పట్టణ అధ్యక్షుడిగా శివశంకర్ ని నియమిస్తూ గూడూరు మండల అధ్యక్షుడు బాలకృష్ణ నాయడు ఉత్తర్వులు జారీ చేశారు. శివ శంకర్ గతంలో ఏబీవీపీ నగర కార్యదర్శిగా పనిచేసి యువత రాజకీయాల్లోకి రావాలని ఉద్దేశంతో బీజేవైఎం లో చేరినట్టు శివశంకర్ తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు బిజేపి పెద్దలకు బీజేవైఎం పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరి మనోజ్ కుమార్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపి పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి.. ఆర్డీవో మధులత..



**సంగం.(మేజర్ న్యూస్.)**సంగం లోని స్థానిక సచివాలయం లో జరుగుతున్న జగనన్న ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆర్డీవో మధులత గురువారం పరిశీలించారు.రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం పల్లిపాలెం గ్రామం లో ఇటీవల స్లాబ్ పెచ్చులు ఊడిన పోలింగ్ కేంద్రాన్నిపరిశీలించారు.పోలింగ్ కేంద్రాన్ని పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం లోకి మార్చే ఏర్పాటు చేస్తామని తెలిపారు.అదేవిధంగా తహసీల్దార్ రమాదేవి స్థానిక జడ్పీ హై స్కూల్ లో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం లో వసతులను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ రాజ నారాయణ, వీ ఆర్వో లు,సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాదిగల పట్ల కుల వివక్ష చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దారుని కోరిన ఎమ్మార్పీఎస్ నేతలు...

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం మాధవ నగర్ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే క్రమంలో కేవలం మాదిగలు ఏర్పాటు చేస్తే మేము వాటర్ తాగాల అని గ్రామంలో ఉన్న మాదిగలపట్ల కుల వివక్ష చూపుతు మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న...విషయం పై నేడు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...... ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ ఆధ్వర్యంలో, స్థానిక తహసీల్దారు రామకృష్ణ రెడ్డిని కలిసి.. వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మాధవ నగర్ లో మాదిగలకు జరుగుతన్న అన్యాయం పై మాదిగల గోడుని విన్నవించారు గ్రామంలో ఫ్లోరిన్ కారణంగా ఓదాత సహాయంతో ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్ ని మాదిగలు ఏంది ఏర్పాటు చేసేది అని కావాలని కుల వివక్ష చూపుతు...కొంతమంది కులం పేరుతో దూషిస్తూ..అడుగడుగునా ప్లాంట్ ని అడ్డుకోవాలనే చూస్తున్నారని అందుకు తమరు మాదిగల పట్ల కుల వివక్ష చూపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ దేశంలో కుల వివక్ష పోలేదని అందుకు మాధవ నగర్ నిదర్శమని ఇప్పటికైన తమరు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అదే



విధంగా వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్ట డానికి తమరు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల ఇన్చార్జ్ గోచిపాతల ఆనంద్ మాదిగ.మొలబంటి సుధాకర్ మాదిగ,మొలబంటి మాదవ,మొలబంటి శ్రీను,కుల్లూరి కొండయ్య, మొలబంటి రామయ్య,మొలబంటి నాగయ్య,మొలబంటి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల సమస్యల పోరాటం

**ఉదయగిరిమేజర్ న్యూస్.**నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఉన్న దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని బీజేపీ ఉదయగిరి నియోజకవర్గ నాయకులు రమేష్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎం పీడివో కార్యాలయ ఆవరణలో సక్షమ్ ఆధ్వర్యంలో వికలాంగుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు నూరు శాతం రాయితీతో బస్పాసులు, రూ.10 వేలు పింఛణ్, ట్రైసైకిళ్లు, అంత్యోదయ బియ్యం కార్డులు అందేలా కృషి చేస్తానన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన సొంత నిధులతో వికాలంగులను ఆదుకొంటానన్నారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ జిల్లా నాయకు లు ఆదోని రమణయ్య నాయకులు ఆవుల రాజా, సయ్యద్ షాబ్జాన్, రోశయ్య. జయసుధ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు తహశీల్దారుగా శివనాగిరెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు తహశీల్దారుగా ఎస్.శివ నాగిరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా తహశీల్దార్లను ఇతర జిల్లాలకు బదిలీ చేసిన విషయం తెల్సిందే. ఈనేపధ్యంలో గుంటూరు జిల్లానుండి మన జిల్లాకు బదిలీ అయిన శివనాగిరెడ్డిని ఆత్మకూరు మండల తహశీల్దారుగా నియమించారు. ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## ఆడంబరంగా ఆరంభం

### తూతూమంత్రంగా నిర్మాణం

### -బైపాస్‌రోడ్డు పనులు సగానికేపరిమితం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోనుండి నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారి వరకు ఉన్న బైపాస్‌రోడ్డు అడుగడునా గుంటలమయమై వాహనకారులకు, పాదచారులకు అవస్థలుగా ఉండగా అనాదిగా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, గుంటలు మరింతగా ఇబ్బంది పెడుతున్నాయని అందరూ వాపోతుండగా ఏడాదిక్రితం పనులు ఆడంబరంగా ప్రారంభించి అర్ధాంతరానికే పరిమితం చేశారు. ఏదో తూతూమంత్రంగా కొంత మేరకే తారురోడ్డు నిర్మించి మిగతా ప్యాచింగ్‌లతో సరిపెట్టారు. మళ్ళీ స్వల్పకాలంలోనే రోడ్డుకు పెద్దపెద్ద గుంటలు ఏర్పడి ప్రజలకు అవస్థలు ఆరంభమయ్యాయని అందరూ విమర్శిస్తున్నారు. ఈమార్గంలో బస్సులు నడవకున్నా ఇతర వాహనాలన్నీ ఇదేమార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. అదీగాక వాకింగ్ కోసం నిత్యం అధికంగా జనాలు ఈమార్గంలో నడుస్తుంటారు. రోడ్డుకు అడగుడునా పెద్ద గుంటలు పడి రోడ్డు దెబ్బతిని ఉండడంతో అటు వాహనకారులకు, ఇటు పాదచారులకు అసౌకర్యంగా, ఇబ్బందిగా ఉందని పలువురు వాపోతుండేవారు. ఈరోడ్డు దుస్థితి పరిశీలించి చర్యలు తీసుకోవాలంటూ సిపిఎం పాదయాత్ర చేయగా జనసేన రోడ్డుపై బైఠాయించి ధర్నా కూడా చేశారు. ప్రాధాన్యత కలిగిన ఈరహదారికి కనీస మరమ్మత్తులు చేపట్టాలన్న ఆలోచన అటు అధికారుల్లో కానీ, ఇటు పాలకుల్లో కానీ కలుగకపోవడం లేదని, తరచూ ఇదే మార్గంలో ప్రయాణించే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ప్రయాణీకులు, వాహనకారులు వ్యాఖ్యానిస్తుండేవారు. కాగా అప్పటి మంత్రి మేకపాటి గౌతంరెడ్డి ప్రత్యేకశ్రద్ధతో 76.5లక్షల రూపాయలు మంజూరు చేయించారని అధికారులు తెలిపారు. గతమార్చినెల 3వతేదీన డియి సాంబశివరావు, ఏయి ఉమామహేశ్వరరావులు ఈరోడ్డు పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఒక జెసిబి పెట్టి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. తదుపరి రోడ్డుకు కొంత మట్టి, డస్ట్ తోలారు., గుంటలను తాత్కాలికంగా పూడ్చారు. మిగతా పనులు చేయకుండా నిలిపివేశారు. కాగా ఆరునెలల క్రితం ఈరోడ్డును నెల్లూరు-ముంబాయిరోడ్డు నుండి ఆరంభంలో తారురోడ్డు కొంతవరకే వేసి మిగతా రోడ్డుకు గుంటలుపడినచోట్ల అరాకొరాగా ప్యాచ్‌లు వేశారు. మళ్ళీ స్వల్పకాలంలోనే ఈరోడ్డు దెబ్బతినే అవకాశం ఉందని, పూర్తిగా తారురోడ్డు అని, 76.5లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయని చెబుతుండిన అధికారులు కొంతమేరకే వేయడం పట్ల పలువురు విమర్శిస్తుండగా ప్యాచ్‌లు వేసినా మళ్ళీ పెద్ద గుంటలు పడి తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. మరి పూర్తిగా రోడ్డు వేసేలా అధికారులు స్పందిస్తారేమో చూడాల్సి ఉంది.

# సమిష్టిపరస్పర సహకారంతో విద్యాభివృద్ధికి కృషి







### -అధికారులకు ఘనసన్మానాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సమిష్టి, పరస్పర సహకారంతో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషిచేద్దామని విద్యాశాఖాధికారి, ఆంధ్రప్రదేశ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డి, ఇతర ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సోమవరపు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన పి.వి.జె.రామారావును శాలువ,పూలమాలతో ఘనంగా సన్మానించి స్వాగతించి అభినందనలు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారిగా ఉంటూ జాయింట్‌డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన ఆర్.ఎస్.గంగాభవానిని కూడా వారు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యాశాఖ ఏడి1గా పనిచేస్తూ డిఎస్‌యివోగా బాపట్లకు బదిలీ అయిన నారాయణరావును కూడా భాస్కరరెడ్డి తదితరులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా భాస్కరరెడ్డి మాట్లాడుతూ నూతనంగా డియివో బాధ్యతలు స్వీకరించిన రామారావుకు అన్నివిదాలా సంపూర్ణసహకారమందిస్తామని, విద్యాభివృద్ధి లక్ష్యంగా, తమ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం బాధ్యతగా వ్యవహరిస్తామని, విద్యాశాఖ జిల్లాలో సజావుగా సాగేలా తాము అధికారులకు సహకరిస్తామని, అంకితభావంతో అందరం విధులు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. డియివో రామారావు మాట్లాడుతూ తనను సన్మానించి అభినందించిన హెడ్మాస్టర్ల సంఘ ప్రతినిధులకు ధన్యవాదాలని, అందరూ తమ విధులకు, విద్యాభివృద్ధికి సహకారమందించాలని, సమిష్టి కృషితో విద్యాశాఖను విజయవంతంగా నిర్వహిద్దామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డితోపాటు జిల్లా ప్రధానకార్యదర్శి జి.శ్రీనివాసరావు, కోశాధికారి చలపతి, నెల్లూరు మండల విద్యాశాఖాధికారి ఆర్.మురళీధర్, డిసియిబి చైర్మెన్ రామ్‌కుమార్, ఏపిహెచ్ఎంఏ నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు శాంతకుమార్‌రెడ్డి, జిల్లా హెడ్మాస్టర్ల సంఘ గౌరవాధ్యక్షుడు కె.చలపతి, పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి







### -ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి

### -ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడాలని ఆత్మకూరు ఎస్ఎఫ్ఐ కార్యాదర్శి ఎన్.చక్రి కోరారు. సమస్యలు పరిష్కారం కానందున పరిష్కారం కోరుతూ గురువారం ఆత్మకూరుపట్టణంలోని మున్సిపల్ బస్టాండువద్ద అంబేద్కర్‌విగ్రహం నుండి జెఆర్‌పేట, బివిఎస్ఆర్‌సెంటర్‌మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ గంటపాటు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ డిటి సంధ్యాకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా చక్రి మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులపై ప్రవేటు కళాశాలల యాజమాన్యాలు ఫీజులవసూళ్లలో తీవ్రంగా ఒత్తిడిచేస్తున్నారన్నారు. ప్రవేటు కళాశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఇప్పటివరకు విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు విడుదల చేయలేదని ఆయన పేర్కొన్నారు. దాంతో విద్యార్థులను కాలేజిలకు రావద్దంటూ యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారని, ప్రభుత్వంతో తమకు సంబంధం లేదని, అప్పులు చేసైనా తమ ఫీజులు చెల్లించాలంటున్నారని చక్రి తెలిపారు. నాలుగైదు రోజుల్లోగా ఫీజులు చెల్లించకుంటే హాల్‌టిక్కెట్లు ఇవ్వబోమని, పరిక్షలకు అనుమతించబోమంటూ విద్యార్థులను భయపెడుతున్నారన్నారు. జగనన్నవిద్యాదీవెన, వసతిదీవెనను నమ్ముకొని పేద,మధ్య తరగతి విద్యార్థులు ప్రవేటు కాలేజిల్లో చేరి అభ్యశిస్తున్నారన్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయనందున పరిక్షలు సమీపిస్తుండడం, యాజమాన్యాలు బెదిరిస్తుండడం జరుగుతుందని, దాంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చక్రి పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయాలని, లేదా కాలేజిల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇచ్చేలా, పరిక్షలకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, సంయుక్తకార్యదర్శి కార్తీక్, నాయకులు నానీ, జావీద్‌బాషా, మనోజ్, ధరణీధర్, పలువురు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి





## .. జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**జిల్లాలో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల కేటాయింపు, రీ సర్వే మొదలైన రెవెన్యూ అంశాల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీ, రీసర్వే, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన తదితర అంశాల పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు నెల్లూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాల్లో చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై కూడా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లోపాలను సరిచేసి పనులను వేగవంతం చేయాలన్నారు. అసైన్ భూములకు సంబంధించి పెండింగ్ ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలపై పొదుపు సంఘాల్లోని మహిళలకు రూ 35వేలు అదనపురణాన్ని మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలన్నారు. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని, మౌలిక వసతులు వెంటనే కల్పించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్, డ్వామా పిడీ వెంకట్రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, డిఎంహెచ్వో పెంచలయ్య, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవల ప్రసాద్, హౌసింగ్ పీడీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే కి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయండి

## - జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** జాతీయ రహదారుల కి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రవాణా, రహదారులు భవనాలు సెక్రటరీ ప్రద్యుమ్న అమరావతి నుండి నేటి గురువారం వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న జాతీయ రహదారులకోసం అవసరమయ్యే ప్రభుత్వ భూములు, డికేటి భూములు, పట్టా భూములు అవసరం మేరకు విస్తీర్ణాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్ లు వారి జిల్లాలలో ఎన్ని నేషనల్ హైవే ప్రాజెక్టులు ఏర్పాటు అవుతున్నవి అనే అంశంపై దృష్టి పెట్టి భూ సేకరణ నోటిఫికేషన్ ఇవ్వడం మొదలుకొని, అవార్డ్స్ పాస్ చేయడం, కంపెన్సేషన్ అందివ్వడం, భూమిని పొసెషన్ వరకు అన్ని స్థాయిలలో క్యాపిటల్ 3ఏ, 3డీ, 3జీ మరియు చివరి స్టేజి వరకు త్వరితగతిన చర్యలు తీసుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తిరుపతి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నేషనల్ హైవేస్ ప్రాజెక్టులకు భూసేకరణ వివిధ స్టేజిలో ఉన్నదని, అవార్డ్ పాస్ చేయడం, కాంపెన్సేషన్ అందజేయడం తదితర అంశాలు వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ వర్చువల్ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డి కే శుభం బన్సల్, సంబంధిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి కేద్రంగా టూరిజం డెవలప్‌మెంట్ సహకార కమిటీ ఏర్పాటు చేయండి

## బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన తిరుపతి ఎంపీ గురుమూర్తి.




**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**
ప్రపంచ పర్యాటక కేంద్రంగా తిరుపతి మారడానికి గల సాధ్యాసాధ్యాలని, దాని ఆవశ్యకతని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రత్యేక ప్రస్తావన (377) ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశానికి సంబంధించి పూర్తి వివరాలలోకి వెళ్తే ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వంతో సమృద్ధిగా ఉన్న తిరుపతి జిల్లా ప్రతి సంవత్సరం మిలియన్ల మంది యాత్రికులను ఆకర్షిస్తుందని అన్నారు. అలాగే శ్రీహరికోట సతీష్ ధావన్ రాకెట్ లాంచ్ సెంటర్, జీవవైవిధ్యం అధికంగా ఉండే పులికాట్ సరస్సు మరియు ప్రఖ్యాత వైద్య మరియు శాస్త్రీయ సంస్థలకు నిలయం నిలయమని తెలియజేసారు. ఈ వనరులను సద్వినియోగపరచి తిరుపతి జిల్లాని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసుకొనేందుకు సాంస్కృతిక మరియు పర్యాటక మంత్రిత్వ శాఖ, పర్యావరణం, అటవీ %డ% వాతావరణ మార్పు, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆయుష్, నీతి ఆయోగ్ శాఖ, ఇన్వెస్ట్ ఇండియా, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ బెంగళూరుకు సంబందించిన ప్రతినిధులతో ఒక సహకార కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర పర్యాటక శాఖా మంత్రిని అభ్యర్థించారు.

అలాగే ఆధ్యాత్మిక, ఆరోగ్యం %డ% వెల్‌నెస్ టూరిజమ్ మరియు ముఖ్యంగా ఎకో టూరిజంలో తిరుపతిని ప్రపంచ గమ్యస్థానంగా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా చూడాలని కోరారు. తిరుపతిలో పర్యాటక అభివృద్ధికి మరియు పర్యావరణ వ్యవస్థలో ప్రైవేట్ పరిశ్రమ వృద్ధికి దోహదపడేలా 5-10 సంవత్సరాల మాస్టర్ ప్లాన్ మరియు సహకార పథకాన్ని రూపొందించడానికి అవసరమైన వనరులు మరియు నిధులను కమిటీ కేటాయించాలని కోరారు.

# నెల్లూరుకు విజయానంద స్వామీజీ రాక.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరులోని శ్రీకృష్ణ యోగ మందిరంలో, రథసప్తమి వేడుకలు నిర్వహించేందుకు, ఏర్పాట్లు చేస్తున్నారని అవధూత దత్త పీఠం అధ్యక్షుడు డాక్టర్ అజయ్ కుమార్ వెల్లడించారు. ఈనెల 15,16 న జరిగే వేడుకల్లో, శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ పాల్గొంటారని చెప్పారు. అనంతరం వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు.

# 10న మాదిగల యుద్ధభేరి మహాసభకు పెద్ద ఎత్తున తరలిరండి



## .. సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పందిటి సుబ్బయ్య.

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్ ప్రాంతంలో ఫిబ్రవరి 10న జరుగు మాదిగల యుద్ధభేరి మహాసభకు పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్న ప్రధాన లక్ష్యంతో ఈ యుద్ధభేరి మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. లక్షలాదిగా ఉన్న మాదిగ కుటుంబాల నుంచి కుటుంబానికి ఒక్కరు ఈ సభకు హాజరు కావాలన్నారు. రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్నాయన్నారు. జిల్లాలోని గూడూరులో ఇప్పటివరకు పత్రా ప్రకాశరావు కు మాత్రమే మాదిగల నుంచి ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిందని అప్పటినుంచి మాదిగలను వంచిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల ప్రతినిధులు కుడుముల సుబ్బారావు, జాలాది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# మల్లాం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో శ్రీశైల భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి పాలకమండలి సభ్యులు.

**ప్రాచుర్య ఆలయాలకు దీటుగా ఆధునిక హంగులతో అన్న ప్రసాద భవనం నిర్మాణాలపై ప్రశంసలు.**

**అన్నప్రసాద భవన సందర్శన,సహపంక్తి భోజనం.**

**పురాతన పవిత్ర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుణ్యక్షేత్ర దర్శనం పూర్వజన్మ సుకృతం.**



**చిట్టమూరు మేజర్ న్యూస్**తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శ్రీశైల భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి దేవస్థాన పాలకమండలి సభ్యులు,సహాయ కార్య నిర్వహణ అధికారి ఐఎన్వి మోహన్,అధికారులు,సిబ్బంది మంగళవారం దర్శించుకున్నారు. మల్లాం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో వారికి ప్రధాన అర్చకులు బ్రాను ప్రకాష్ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శనం,ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయ చరిత్ర, ప్రాచీన నేపథ్యం,విశిష్టతలను గూర్చి వివరించి ఐఎన్వి మోహన్ దంపతులను చైర్మన్ సాయిరెడ్డి శేష వస్త్రంతో సన్మానించి,స్వామి చిత్రపటాన్ని అందజేశారు.స్వామి దర్శనం అంతఃకరణ ఆనంద దాయకమని,పురాతన పవిత్ర శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర పుణ్యక్షేత్ర దర్శనం పూర్వజన్మ సుకృతమని ఐఎన్వి మోహన్ ఆనందం వ్యక్తం చేశారు.

**ఆధునిక హంగులతో నిర్మించిన అన్న ప్రసాద భవనంపై ప్రశంసలు.**

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన శ్రీశైల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ పాలక మండలి సభ్యులు ఐఎన్వి మోహన్ ఆలయానికి అనుబంధంగా దివంగత దువ్వూరు హనుమంతరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు నిర్మించి,తిరుమల టీటీడీ పాలక మండలి మాజీ అధ్యక్షులు మాజీ వైవి సుబ్బారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించిన అన్న ప్రసాద భవనాన్ని సందర్శించి, పరిశీలించారు.భక్తులతో కలిసి సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు. ప్రాచుర్యం పొందిన దేవాలయాలలో అన్న ప్రసాద భవనాలకు దీటుగా మారుమూల ప్రాంతంలో అత్యాధునిక హంగులు,వసతులతో నిర్మితమై సేవలందిస్తుండడంపై హర్షం వ్యక్తం చేశారు.భవన నిర్మాణ దాత దువ్వూరు శేషురెడ్డిని అభినందించి,మరిన్ని సేవా కార్యక్రమాల నిర్వహణకు శ్రీశైల భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆశీస్సులు వారి కుటుంబానికి ఉండాలని ఆశీర్వదించారు.దువ్వూరు శేషురెడ్డిని శ్రీశైల దేవస్థానం అధికారులతో కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించి, సత్కరించారు.అనంతరం అందరూ కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మల్లాం ఆలయ కమిటీ సభ్యులు పార్థ సారధి రెడ్డి,పరిచారకులు బెంగళూరు కృష్ణ శర్మ,స్వామి సేవకులు భాస్కర్ రెడ్డి,నారాయణ రెడ్డి,సిబ్బంది సుబ్బరామయ్య , శ్రావణ్ కుమార్ పలురులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్.గా మూడవసారి... పందిళ్ళపల్లి శివకుమార్ రెడ్డి..



**సంగం.(మేజర్ న్యూస్. )**సంగం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంసొసైటీ చైర్మన్ గా పందిళ్ళపల్లి శివకుమార్ రెడ్డి ని మల్లి మూడోసారి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులుపెద్దలు మేకపాటి రాజమోహన్ రెడ్డి కి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కి మరియు సంగం మండల లో నన్ను అభిమానించే వైఎస్ఆర్సిపి నాయకులకు నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేశారు. అలాగే రాబోయే ఎన్నికల్లో మేకపాటి విక్రమ్ రెడ్డికి నా పూర్తి మద్దతు ఉంటుందని,అలాగే అత్యంత మెజార్టీతో గెలిపించుకొని మంత్రిగా చూడాలని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ఆయన గెలుపు కోసం కృషి చేయాలని,సంగం మండల వైసిపి నాయకులకు కార్యకర్తలకు,అభిమానులకు,ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉదయగిరిలో అగ్నిప్రమాదం

**ఉదయగిరి, మేజర్ న్యూస్.**పట్టణంలోని పాత వెలుగు కార్యాలయంలో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. ఓ భవనంలో ప్రభుత్వ కుట్టుమిషన్లు, ఆట వస్తువులు భద్రపరిచి ఉన్నారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటిం చడంతో వస్తువులు కాలిపోయాయి. విషయం తెలుసుకొన్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

# రాజనేని రామనాయుడు ట్రస్ట్ గోరుముద్ద కార్యక్రమం



**చిల్లకూరు మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం,పాలిచర్ల వారి పాళెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు అద్వర్యంలో గోరుముద్ద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ గోరుముద్ద ద్వారా మండలంలోని అన్నీ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ సాయంత్రం వేళల్లో అల్పాహారం అందజేస్తారు.గత కొన్నేళ్ళుగా ఈ కార్యక్రమాన్ని రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తోంది.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ...ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మండలంలోని అన్నీ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద కింద అల్పాహారం అందిస్తున్నామన్నారు.విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆయన వివరించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు గోరుముద్ద అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు పిచ్చయ్య నాయుడు,రామయ్య నాయుడు ఉప విద్యా శాఖాధికారి శివ ప్రకాష్ రెడ్డి,ఎం.ఈ.వో రవూఫ్,ప్రధానోపాధ్యాయుడు సుధాకర్,ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా గురువారం తహసీల్దారు నెహ్రూబాబు పోలింగ్ కేం కాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని గంగిరెడ్డిపల్లి, గానుగపెంటపల్లి, గుడినరవ, వెం గ ళరావునగర్, గండిపాళెంతోపాటు ఉదయగిరి పట్టణంలోని పోలింగ్ కేంద్రాల పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో విద్యుత్, నీటి వసతి, ర్యాంపులు తదితర వాటిని పరిశీలించారు. వసతుల్లేని పోలింగ్ కేంద్రాల్లో వసతుల ఏర్పాటుకు చ ర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేయరు రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్ ను కలిసిన ప్రసన్న



**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఆదర్ష్ రాజేంద్రన్ ని కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నెల్లూరులోని వారి కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట నెల్లూరు డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, కోవూరు ఏయంసీ ఛైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బాలశంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## లక్కీడ్రాలో విజేతలకు బహుమతుల అందజేత



**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని ఉదయగిరి–సీతారామపురం మార్గంలో తిరిగే బస్సులు ప్రయాణీకుల ఆదరణ పొందేందుకు లక్కీడ్రా నిర్వహించినట్లు డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జనవరి మాసంలో సీతారామపురం మార్గంలో తిరిగిన బస్సుల్లో లక్కీడ్రా బాక్సులు ఏర్పాటు చేశామన్నారు. ఆ బాక్సుల్లో వేసిన టిక్కెట్ల ఆధారంగా మహేష్, ఝాన్సీరాణి విజేతలుగా నిలిచారన్నారు. వారికి బహుమతులు అందజేయడం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, వెంకటేశ్వర్లు, సలాం. కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారుకు సన్మానం



**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండల తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నెహ్రూబాబును గురువారం స్థానిక కార్యాలయంలో మండల వైసీపీ నాయకులు సన్మానించారు. మెట్ట ప్రాంత రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్తుజాహుస్సేన్. వక్ఫ్బర్డు డైరెక్టర్ గడియాల్చీ యస్ధానీ, వైసీపీ నాయకులు జీ.శ్రీనివాసులురెడ్డి, యస్ధానీ, అక్కులరెడ్డి, ఉప్పుటూరి శ్రీనివాసులు. హరి. యస్ధానీ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటవుతున్న లేఅవుట్.

**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు మండలం చెన్నూరు సమీపంలోని కట్టాలమ్మ గుడి వద్ద ఏర్పాటవుతున్న లే అవుట్ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి అభివృద్ధి చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.అధికార పార్టీ నేతకు చెందిన ఈ లే అవుట్ చదును చేసేందుకు సమీప ప్రాంతాలలోని ప్రభుత్వ భూముల నుంచి అర్ధరాత్రి యదేచ్ఛగా గ్రావెల్ త్రవ్వకాలు జరిపి తరలిస్తున్నారు. వివిధ శాఖల అధికారుల కళ్ళు గప్పి అర్ధరాత్రులు గత మూడు రోజులుగా టిప్పర్ లతో గ్రావెల్ ను లే అవుట్ కు తోలుతున్నారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన సమయం లో చెన్నూరు లోని పలువురు రైతులకు చెందిన వ్యవసాయ భూములు నీట మునిగాయి.పండ్ల తోటలకు కూడా నష్టం వాటిల్లింది.చెన్నూరు కు వరద తాకిడికి ఈ లే అవుట్ లోని ప్రభుత్వ పంట కాలువ ను పూడ్చి వేయడమే ప్రధాన కారణం గా పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.లే అవుట్ లోని పంట కాలువ, ప్రభుత్వ భూమిని లే అవుట్ యాజమాన్యం ఆక్రమించి పూడ్చివేసినట్లు తెలిసింది.ఈ కారణం గా లేఅవుట్ కు అతి సమీపంలోనే ఉన్న గ్రామ సచివాలయం,స్మశాన వాటిక కూడా ముంపు కు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నట్లుచెన్నూరు వాసులు చెబుతున్నారు.ఇవన్నీ పట్టించుకోకుండానే అధికార పార్టీ నాయకుడిగా ఉన్న లే అవుట్ యజమాని తన సిబ్బంది తో గత మూడు రోజులు గా లే అవుట్ ను అందులోని పంట కాలువ, ప్రభుత్వభూమిని గ్రావెల్ చేసి ఎత్తు చేస్తున్నారు.స్థానికులుఇదేవిషయమై అడిగినా మట్టి తోలకాలకు మైన్ లు నుంచి పర్మిట్ లు వున్నాయని,సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయని చెబుతున్నట్లు



తెలిసింది.అవన్నీ అధికారులు చూసుకుంటారని వారెవరూ ఇక్కడికి రాలేదంటే తమదంతా సక్రమమే. అనుకోవాలని చెప్పుకుంటున్నారు.అనుమతులు ఉంటే అర్ధరాత్రి తోలకాలు, ప్రభుత్వ భూములు, పంట కాలువ పూడిక పనులుఎందుకుచేస్తున్నారని గ్రామస్థులు కొందరు ప్రశ్నిస్తు న్నారు.ఈ లే అవుట్ పై వ్యక్తం అవుతున్న ఆరోపణలు విషయం లో రెవెన్యూ శాఖ స్పందించాల్సి వుంది.అర్ధరాత్రి అక్రమ గ్రావెల్ తోలకాలపై మైనింగ్, పోలీస్, రెవెన్యూ యంత్రాంగం దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నా రు.ఇప్పటి వరకూ ఆయా శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రజలకు సుపరిపాలన అందించడమే జెడి లక్ష్యం- ముప్పాళ్ళ

**సీతారామపురం మేజర్ న్యూస్** రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలనను అంతం చేసి పేద ప్రజలకు సుపరిపాలన అందించడం కోసమే జై భారత్ పార్టీ ని జేడీ లక్ష్మీనారాయణ స్థాపించారని ఉదయగిరి నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ కన్వీనర్ ముప్పాళ్ళ శ్రీరాముల రాజు తెలిపారు. గురువారం నాడు సీతారాంపురం పరిధిలోని నారాయణపేట గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి అందించారు. ముఖ్యంగా మైనార్టీలకు జై భారత్ పార్టీలో పెద్ద పేట వేసి వారికి సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు.సీతారామపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాల కు స్వస్తి పలికేందుకు, జై భారత్ పార్టీ ఆవిర్భవించిన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో నందమూరి తారక రామారావు పెట్టిన తెలుగుదేశం పార్టీ లో అల్లుడు చంద్రబాబు, తర్వాత మనవడు లోకేష్ ,ముఖ్యమంత్రి అవ్వాలని చూస్తున్నారని తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీలో సైతం జగన్మోహన్ రెడ్డి తర్వాత ఆయన కుటుంబ వారసులే ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీలు ఒక బీసీ, ఎస్సీ, నిజాయితీ గల వ్యక్తిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించగలవా అని సవాల్ విసిరారు.రాష్ట్రాన్ని కేవలం కొన్ని కుటుంబాలే పరిపాలిస్తే మిగిలిన ఎస్సీ, బీసీ, గిరిజన కులాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని పరిపాలించే కొన్ని కుటుంబాలే పాలకులైతే మిగిలిన వారంతా బానిసలు లాగానే మిగిలిపోవాలా అని తెలిపారు. ఈ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న కుటుంబ బానిస సంకెళ్లను తెంచేదానికోసమే జై భారత్ పార్టీ పుట్టిందని తెలిపారు. ఈ పార్టీలో



అన్ని కులాలకు, అన్ని మతాలకు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందలం ఎక్కించి రాజ్యాధికారం దిశగా ముందుకు పోతామని తెలిపారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం డబ్బుతోనే గెలవాలని తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి పార్టీలు చూస్తున్నాయని దీనిని ప్రతి ఒక్క పౌరుడు గమనించాలని తెలిపారు. ప్రతి పౌరుడు ఓటు అనేది ఒక ఆయుధం లాగ ఉపయోగించుకుంటేనే, సమ సమాజం స్థాపించగలుగుతామని తెలిపారు. నియోజవర్గంలోని ఎనిమిది మండలాలలో, నీతి ,నిజాయితీ,నిబద్ధత, కలిగిన జై భారత్ పార్టీ నాయకులను తయారు చేస్తామని, బహిరంగ సభల ద్వారా కాకుండా ప్రజల్లోకి వెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి జై భారత్ పార్టీ కన్వీనర్ ముప్పాళ్ళ రామరాజు ఇతర ఎస్సీ ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

# శాసనమండలిలో ప్రభుత్వ ఉపాధ్యాయులు , డిపార్ట్మెంట్ పరీక్షలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు ఏ. ఏ. యస్ వర్తింపజేయాలని కోరిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి.



**నెల్లూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఉద్యోగులకు మేలు చేసేలా అనేక నిర్ణయాలను తీసుకొని అమలు చేయడం అభినందనీయమని శాసనమండలిలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించి ప్రమోషన్లు రానిపక్షంలో, వారికి ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం,కింద ప్రభుత్వం మొదటి నుంచి ఇంక్రిమెంట్ కల్పిస్తూ వస్తున్నది. 6,12, 18,24,30 సంవత్సరాల సర్వీసు దాటిన వారందరికీ ఈ స్కీం ద్వారా ఇంక్రిమెంట్ ఒకటి అదనంగా లభించాల్సి ఉంది.అయితే ఉద్యోగులు, ఉపాధ్యాయుల విషయంలో పదోన్నతులకు వర్తించే ప్రభుత్వ నియమాలే ఏ ఏ యస్ కూడా వర్తిస్తాయని ప్రభుత్వం జీవోలో పేర్కొందని తెలిపారు.24 సంవత్సరాల సర్వీసు కు సంబంచి మొదటి స్థాయిలో అయితే 45 సంవత్సరాలు, రెండో స్థాయిలో 50 సంవత్సరాలు దాటిన వారికి . డిపార్ట్మెంట్ పరీక్షల్లో పాస్ కాకపోయినప్పటికీ పదోన్నతులను ఇస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.పదోన్నతులకు ఎగ్జామ్షన్ ఇవ్వగాలేనిది, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్ కు కూడా ఇదే విధానాన్ని వర్తింప చేస్తూ డిపార్ట్మెంట్ పరీక్షలు పాస్ కావాల్సిందే అన్న నిబంధన నుంచి కూడా మినహాయింపు ఇవ్వాలని కోరారు.

డిపార్ట్మెంట్ పరీక్షతో సంబంధం లేకుండా ఏ ఏ యస్ ను వర్తింపజేసి, వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మేలు కల్పించాల్సిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నానని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించినఅధికారులు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రంలో ఉన్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు, పై గురువారం స్థానిక అధికారులు, ఎంఈఓ 2, సాయి ప్రసాద్, తాసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 18 నుండి పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ ఆదర్శ పాఠశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు,పరీక్షా కేంద్రాల వద్ద సరిపడా బల్లలు, టాయిలెట్స్, ఫ్యాన్లు, లైట్స్,పూర్తిస్థాయిలో ఏర్పాట్లుకు పరిశీలించడం జరిగిందని తెలిపారు. పది పరీక్షల నిర్వహణకువిద్యార్థులుకు,అవసరమైన ఏర్పాట్లను కల్పిస్తామని అధికారులు తెలిపారు.

## పాఠశాలలో రికార్డులు తనిఖీ. డిప్యూటీ డిఇఓ. రఘురామయ్య..



**సంగం.(మేజర్ న్యూస్.)** సంగం జడ్పీ హైస్కూల్ ను డిప్యూటీ డిఇఓ రఘురామయ్య వార్షిక తనిఖీలో భాగంగా గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించి.. విద్యార్థుల విద్యా బోధన తీరు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించేలా గట్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు జానకీ రామ్ , మల్లయ్య,హెడ్మాస్టర్ బుజ్జయ్య , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తర క్రియల కార్యక్రమంలో పాల్గొన్న కావ్య కృష్ణారెడ్డి.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కోవూరుపల్లి తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఇందూపూరు ధనుంజయ రెడ్డి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి ఉత్తర క్రియల కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు.కోవూరుపల్లి లోని వారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి ఎల్.సుధీర్ బాబు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు రఘురామ నాయుడు, మాధవ రావు, తిరుపతిరెడ్డి, నాటకరాణి రంగయ్య, నాటకరాణి భాస్కర్, ఇందుపురు రాము, నేతి వెంకట పిచ్చయ్య, మర్రిబోయిన శ్రీవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆశయ సాధనకు అంకితమై పనిచేస్తా.





**నాపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన సంజీవన్న గెలుపు, మెజారిటీకి కట్టుబడి పనిచేస్తా.**

**ప్రమాణ స్వీకార మహోత్సవంలో వైసిపి ముస్లిం మైనారిటీ తిరుపతి జిల్లా సెక్రెటరీ కింగ్స్ వే టైలర్ షేక్ జిలాని భాషా.**

**మచ్చలేని మనిషి,సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా హృదయ నేత కిలివేటి సంజీవయ్యకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు**

**తిరుపతి జిల్లా నాయుడుపేట మేజర్ న్యూస్.**జగనన్న ఆశయ సాధనకు అంకితమై పని చేస్తానని,తనపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గెలుపుకు, మెజారిటీకి. శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వైకాపా తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ సెక్రటరీ నాయుడుపేట పట్టణానికి చెందిన కింగ్స్ వే టైలర్ షేక్ జిలాని భాషా పేర్కొన్నారు.గురువారం తిరుపతిలో మైనారిటీ సెల్ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ జిల్లా సెక్రటరీగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తనకు పదవి కట్టబెట్టిన ఎమ్మెల్యే సంజీవయ్యకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. మచ్చలేని మనిషి,సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా హృదయ నేత కిలివేటి సంజీవయ్యకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తూ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించి,ముస్లింల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించారన్న ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

ముస్లింల అభ్యున్నతికి మరిన్ని సహాయ సహకారాలు అందించి సామాజిక సాధికారతే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ముస్లిం మైనారిటీలు వైసిపి ప్రభుత్వానికి అండగా నిలిచి,అత్యధిక మెజార్టీతో జగన్మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా,సూళ్లూరుపేట శాసన సభ్యులుగా కిలివేటి సంజీవన్నను 75 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయాలలో 40 సంవత్సరాల ఇండస్ట్రీగా చెప్పుకునే చంద్రబాబు ఒంటరిగా పోటీ చేసే దమ్ములేక,గెలవలేక విలువలు మరిచి పార్టీలతో పొత్తులకు తహతహలాడి కలుపుకుంటున్నా సింహం సింగిల్ గానే విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో నాయకుల మనస్పర్ధలు టీ కప్పులో తుఫాను లాంటివని,2024 ఎన్నికల్లో సమన్వయంతో అందరూ కలిసి కట్టుగా అఖండ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ప్రజా ఆకాంక్షలు, ఆశయాలకనుగునంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని అన్ని సామాజిక వర్గాలు ఆదరించి,మద్దతు తెలపాలని కోరారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గణనీయమైన సీట్లు సాధిస్తుంది

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చింతాల వెంకట్రావు.**




**కావలి మేజర్ న్యూస్**రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ బలపడుతుందని రాబోవు ఎన్నికల్లో గణనీయమైన సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్ ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్టు క్లబ్ కార్యాలయంలో ఆయన సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో నూతన పదవులు పొందిన రాష్ట్ర అధికార ప్రతినిధిగా లేళ్లపల్లి సురేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల శెట్టి వాసు,కావలి పట్టణ అధ్యక్షులు పొదలకూరు కళ్యాణ్ ,పట్టణ మహిళా అధ్యక్షురాలు మానసలకు నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, విద్యార్థులకు ఉద్యోగాలు రావాలన్నా ,సామాన్యులు స్వేచ్ఛగా జీవించాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అప్పుడే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సోనియా గాంధీ నాయకత్వంలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సూచనలతో రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. 1978లో ఇందిరా కాంగ్రెస్, స్వర్గీయ ఇందిరా గాంధీ నాయకత్వంలో అప్పట్లో కోట్ల రూపాయల ఉన్న వారందరూ ఒకవైపు ఉన్నా సైలెంట్ ఓటింగ్ తో ఆనాడు విజయం సాధించారని ఇప్పుడు కూడా రాష్ట్రంలో ఈ పరిస్థితి ఉందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నూతనంగా పదవులు పొందిన , సురేష్ ,వాసు , కళ్యాణ్,మానస మాట్లాడుతూ, మాకు ఈ పదవులు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీకి అంకితభావంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# సుగుణమ్మకు పర్యటనకు ప్రజలు ఆత్మీయ స్వాగతం.



**కావలి మేజర్ న్యూస్**: కావలి పట్టణం పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ పర్యటన కొనసాగిస్తున్నారు. రెండో వార్డులు గురువారం ఇస్లాంపేట ఆమె పర్యటన కొనసాగిస్తుండగా ప్రతి గృహానికి వెళ్లి ఆమె ఆత్మీయంగా వారిని పలకరించడం సుగుణమ్మకు ప్రజల నుండి ఆమెకు విశేష స్పందన లభిస్తుంది కావలి పట్టణ ఆమె పర్యటన ప్రారంభం నుంచి కూడా అడుగడుగున ఆమెకు స్వాగతం పలుకుతున్న ప్రజలతో మమేకమవుతూ తమకు సహకరించాలని కోరుతూ ముందుకు సాగింది. ఈ సందర్భంగా పసుపులేటి సుగుణమ్మ మాట్లాడుతూ, కావాలి నియోజకవర్గం వర్గ అభివృద్ధి లక్ష్యంగా తాము హర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. గతంలో కావలి మండలం కావలి రూరల్ ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు మరియు కోవిడ్ కష్టకాలంలో కూడా ప్రజలకు ఎన్నో సహాయ సహకారాలు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా అందించామని ఆమె తెలిపారు. ఇంకా సహకరిస్తే ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, కావలిని కనక పట్టణంగా చేస్తామని ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తమను అంత ప్రేమ పూర్వకంగా ఆహ్వానిస్తున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉపయుక్తంగా తిరుపతి నగర కేటగిరి మార్పు చేయండి - పార్లమెంట్ జీరో హావర్లో తిరుపతి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి

**ఈ మార్పుతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఇంటి అద్దె అలవెన్సు (హెచ్ఆర్ఎ) పెరుగుతుంది**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు తిరుపతి నగరం ఇటీవలి కాలంలో సాధించిన అద్భుతమైన అభివృద్ధి, ప్రగతి గూర్చి పార్లమెంటులో వివరిస్తూ నగర జనాభా 10 లక్షలకు మించి పెరుగుతూనే ఉందని ప్రస్తుతం తిరుపతి పట్టణం ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఎ) పరంగా ప్రస్తుతం జడ్– కేటగిరీ నగరంగా ఉందని దానిని వై - కేటగిరీ నగరానికి మార్పు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.ఈ మార్పు వలన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అనేక ప్రయోజనాలను తెస్తుందని, ప్రత్యేకించి ఏర్పాటు చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నగరంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్ఆర్ఎ)ని పెంచుతుందన్నారు.గరాభివృద్ధికి అనుగుణంగా మారిన పరిస్థితుల నేపథ్యంలో నివాసితులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు ప్రయోజనాలు పొందేలా చూడటం చాలా కీలకం. వర్గీకరణలో మార్పును సులభతరం చేయడానికి అవసరమైన విధానాలు మరియు మూల్యాంకనాలను ప్రారంభించవలసిందిగా గౌరవ సభ ద్వారా కేంద్ర మంత్రిని కోరారు.

## కావ్యా నీ కలిసిన మన్నవ, మలిశెట్టి కుటుంబ సభ్యులు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్యకృష్ణారెడ్డిని మలిశెట్టి వెంకటేశ్వర్లు వారి సతీమణి మరియు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర 34 వార్డు ప్రజలతో కలిసి ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గజమాలతో కృష్ణారెడ్డిని సత్కరించారు. అనంతం వారితో వచ్చిన వార్డు సభ్యులు బూత్ లెవెల్ నాయకులు కృష్ణారెడ్డి నాయకత్వాన్ని బలపరిచి మంచి మెజార్టీ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

## గొట్టిపాటి సుబ్బమ్మ ఉత్తర క్రియల్లో పాల్గొన్న కావ్య.



**కావలి మేజర్ న్యూస్ :**జలదంకి మండలం, ఖమ్మం పాలెం లో జరిగిన గొట్టిపాటి కొండప్ప నాయుడు వారి తల్లి గొట్టిపాటి సుబ్బమ్మ ఉత్తర క్రియల్లో కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మొదటిగా సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.